జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 3-11-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 152 పేజీలు: 8 వెల: రూ.7


# దీపావళికి.. దోచేశారు



**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 2 (వార్త):** దీపావళి వస్తే చాలు.. అగ్నిమాపక శాఖలో కొందరు అధికారులు, సిబ్బందికి పండగే పండగ. కాసుల వేటలో ఉన్న ఫైర్.. నిబంధనలు పాటించడంలో లేదు. దీపావళి సమయంలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ప్రజలను అవగాహన పరచాల్సిన సిబ్బంది కొందరు బాణసంచా విక్రయదారుల నుంచి కాసులు ఎలా వసూలు చేయాలి, బాణసంచా సేకరించి అధికారులకు ఏవిధంగా పంపిణీ చేయాలన్న దానిపై దృష్టి సారించారన్న విమర్శలు ఉన్నాయి. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద నిబంధనలు పాటించారో లేదో చూడకుండా వదిలేశారు. స్టాల్స్ వద్ద కనీస నిబంధనలు పాటించలేదు. కలెక్టర్ సైతం స్టాల్స్ వద్ద పాటించాల్సిన నిబంధనలపై మార్గదర్శకాలు విడుదల చేసినా అవి అమలయ్యేలా చూడకుండా అగ్నిమాపక శాఖ విస్మరించింది. అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి సీఎం టూర్‌లో బిజీబిజీగా ఉన్నారు. దీపావళి ముందురోజు ఒక ప్రకటన విడుదల చేసి వదిలేశారు. దీంతో దిగువస్థాయిలో కొందరు అధికారులు, సిబ్బంది ఇదే మంచి అవకాశం అన్న ధోరణిలో కాసుల వేటలో పడ్డారు. ఒక్కో తాత్కాలిక లైసెన్సు పొందిన షాపు నుంచి రూ.10వేలు వరకూ, శాశ్వత షాపుల నుంచి రూ.20వేలు వరకూ, అనధికారిక షాపుల నుంచి రూ.5వేలు నుంచి రూ.500 వరకూ వసూలు చేసేశారు. జిల్లావ్యాప్తంగా అనధికారికంగా పెద్ద ఎత్తున బాణసంచా షాపులు వెలిశాయి. ఇదంతా బహిరంగమే.. ఈ షాపులేవీ కూడా అగ్నిమాపక సిబ్బంది దృష్టిలో పడలేదు. షాపుల వద్ద నుంచి కొందరు సిబ్బంది కాసులు వసూలు చేయడంతో ఆ నష్టం పూడ్చేందుకు బాణసంచా విక్రయదారులు రూ.1 వస్తువు రూ.10లకు విక్రయించారు. కాసుల పంపకాల్లో సక్రమంగా జరగలేదని, దీంతో వారి మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకున్నాయని సంబంధిత శాఖాధికారులే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఈసారి బాణసంచా షాపుల కేటాయింపుల్లో కూడా అగ్నిమాపక శాఖలోని కొందరు అధికారులు, సిబ్బంది తమవారికే వచ్చేలా పావులు కదిపారన్న గుసగుసలు ఉన్నాయి. మరికొందరైతే ఆ షాపుల ఏర్పాటులో పెట్టుబడులు కూడా పెట్టినట్టు తెలిసింది. దీనివల్ల బాణసంచా విక్రయాలు అర్ధరాత్రి వరకూ జరిగాయి. సమయపాలన పాటించాలని మార్గదర్శకాలు ఉన్నా ఆ నిబంధనలపై నీళ్లుజల్లారు. మరో విషయం ఏంటంటే అగ్నిమాపక శాఖలో కొందరు సిబ్బంది తీరుపై ఉన్నతాధికారులు ఫైర్ అయ్యారని తెలిసింది.

* బాణసంచా షాపుల వద్ద కొందరు అగ్నిమాపక సిబ్బంది హడావిడి
* నిబంధనలు పాటించలేదని చెబుతూ వ్యాపారుల నుంచి కాసులు వసూళ్లు
* పంపకాల్లో తేడాలు రావడంతో ఆ శాఖలో కొందరి మధ్య వాగ్వాదం
* కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని అగ్నిమాపక శాఖలో కొందరు అధికారులు
* అగ్నిమాపక శాఖ తీరుతో దీపావళికి దోచేసిన వ్యాపారులు
* ఆ శాఖ అధికారుల తీరుపై ఇతర శాఖల గుస్సా



# ఎర్రన్నాయుడు.. ప్రజల మనిషి

* కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు * నిమ్మాడలోని ఎర్రన్నాయుడు ఘాట్ వద్ద నివాళి * తరలివచ్చిన టీడీపీ శ్రేణులు



**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, నవంబర్ 2 (వార్త):** దివంగత నేత ఎర్రన్నాయుడు ప్రజల మనిషి అని, ఆయన ఆశయ సాధన కోసం కృషిచేస్తామని కేంద్ర పౌరవిమానయశాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యకార, పాడిపరిశ్రమ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా శనివారం నిమ్మాడలో ఎర్రన్న ఘాట్ వద్ద మంత్రులతోపాటు పలువురు ఎంఎల్ఏలు, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నిరంతరం రైతాంగం శ్రేయస్సుకు పాటుపడే ఎర్రన్నాయుడు సాగునీటి వనరులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని అందులో భాగంగానే తాము జిల్లాలో గల ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేశామని తెలిపారు. నిమ్మాడ గ్రామంలో ఎర్రన్న విగ్రహానికి మంత్రులతో పాటు నరసన్నపేట, పలాస, పాతపట్నం, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, బెందాళం అశోక్, గొండు శంకర్, విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు, కుటుంబసభ్యులు కింజరాపు హరివరప్రసాద్, ప్రభాకర్, విజయమ్మ, విజయమాధవి, లలితకుమారి, క్రిష్ణమోహన్‌నాయుడు, తనుజ్‌బాబులతో పాటు వజ్జ బాబురావు, చౌదరి ధనలక్ష్మి, బాబ్జిలతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిశ్చంద్రపురంలో ఎర్రన్న విగ్రహానికి మాజీ సర్పంచ్ పూజారి శైలజా సత్యనారాయణ, కోటబొమ్మాళిలో ఎర్రన్నాయుడు పార్కు, మండలపరిషత్ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, బాడాన రవణమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నందిగాం మండలాలతో పాటు జిల్లాలో పలు మండలాలకు సంబంధించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంతబొమ్మాళి, నౌపడలో ఎర్రన్న విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. జిల్లా అభివృద్ధికి ఎర్రన్నాయుడు చేసిన కృషిని వక్తలు వెల్లడించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 7న జాబ్‌మేళా

**శ్రీకాకుళం, నవంబర్ 2 (వార్త):** సీతంపేట ఐటిడిఎ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన సీతంపేట వైటీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ పీసీఎల్ ఆధ్వర్యంలో నడుపుతున్న స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్, బొల్లినేని మెడ్ స్కిల్స్ సంయుక్తంగా ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు పీవో తెలిపారు. ఈ కోర్సులు విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ లోని సెకండ్ ఫ్లోర్‌లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కోర్సులు చేసేందుకు ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసిన, 18 నుంచి 28 ఏళ్లలోపు గల విద్యార్థినీ, విద్యార్థులు అర్హులన్నారు. ఈ మూడు నెలలు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ, ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, బుక్స్, ఎ.సి క్యాంపస్ వంటి సదుపాయాలతో శిక్షణ ఇస్తామని అన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు వివరాలకు 9121999654 , 7993011695 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఎర్రన్నకు ముఖ్యమంత్రి ఘన నివాళి

**శ్రీకాకుళం టౌన్, నవంబర్2(వార్త):** కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత కింజరాపు ఎర్ర న్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన తను బసచేసిన ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎర్రన్నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకి ఎంతో అత్యంత ఆప్తుడు, అనునిత్యం ప్రజల కోసం పరితపించిన ఎర్రన్నాయుడు ప్రజల సేవలోనే తుది శ్వాస విడిచారని గుర్తు చేసుకున్నారు. తెలుగు ప్రజలకు, మరీ ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా ప్రజల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని, తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో సేవలు





అందించిన నాయకుడుగా కూడా ఆయన చిరకాలం గుర్తుండిపోతారని చెప్పారు. తరాలు గడిచినా తరగని ఖ్యాతి పొందిన ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని చంద్రబాబు నాయుడు చెప్పారు.

### ప్రజా హృదయ నేత ఎర్రన్నాయుడు

దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ప్రజా హృదయ నేత అని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా శనివారం నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో ఎర్రన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేసిన మహానేత ఎర్రన్నాయుడని కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో ఎర్రన్నాయుడు పాత్ర ఎంతో కీలకమైనదని వివరించారు. పార్టీ అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా ఎర్రన్నాయుడు పనితీరు ఎప్పుడూ గొప్పగానే ఉండేదన్నారు. ఉత్తరాంధ్రలోనే గొప్ప నాయకుడిగా ఎర్రన్నాయుడు ఎదిగిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు.



**గారు:** ఎర్ర న్నాయుడు ప్రజల మనిషి అని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం కిల్లివానిపేట గ్రామంలో ఎర్రన్నా యుడు విగ్రహానికి వారు పూలమాలలు వేసి శని వారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రన్న ఉత్తరాంధ్రలో పుట్టడం గర్వించదగ్గ విషయ మన్నారు. ఎర్రన్నాయుడు ప్రజల సమస్యలపై నిత్యం పోరాడేవారని, ఏనాడూ పదవులు ఆశించిన లేదని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల కోసం జీవితాన్ని అర్పించిన మనిషి, మానవత్వంతో కూడిన నాయ కుడు, ప్రతీ ఒక్కరికి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చే ఆత్మీయుడుగా గుండెల్లో గూడుకట్టుకున్న వ్యక్తి కింజరాపు ఎర్రన్నాయుడు అని కొనియాడారు. తెలుగు జాతి గౌరవాన్ని ఢిల్లీ గడ్డపై ఇనుమడింప చేసిన మహోన్నత వ్యక్తి ఎర్రన్నాయుడని చెప్పారు. సిక్కోలు ముద్దు బిడ్డ....మాట ఇస్తే మాట తప్పని మనిషిగా ప్రజల హృదయాల్లో ఎర్రన్నాయుడు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

**శ్రీకాకుళం, నవంబర్2(వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శనివారం ఆర్అండ్‌బి బంగళా వద్ద సాదరంగా వీడ్కోలు పలికారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటన ముగించుకుని తిరిగి అనకాపల్లి జిల్లాకు ఆర్ అండ్ బి బంగళా నుండి హెలీకాప్టర్‌లో ఉదయం 10.40 గంటలకు బయలుదేరారు. వీడ్కోలు పలికిన వారిలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్ ఛార్జ్, రాష్ట్ర సూక్ష్మ మధ్య తరహా శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, కూన రవి కుమార్, బెందాళం అశోక్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఐటిడిఎ పీవో యశ్వంత్ రెడ్డి, ఆర్డీవో కె.సాయి ప్రత్యూష, టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శాప్ చైర్మన్ జిల్లాకు రాక

**శ్రీకాకుళం, నవంబర్ 2 (వార్త):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆదివారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్ శనివారం తెలిపారు. ఉదయం 9 గంట లకు నరసన్నపేటలో క్రీడా వికాస కేంద్రం, 10.30 గంటలకు కోడి రామ్మూర్తి స్టేడియం పరిశీలిస్తారని, 11 గంటలకు విలేకరుల సమావేశంలో మాట్లాడు తారని చెప్పారు. 11.30 గంటలకు స్థానిక ప్రజాప్రతినిధిని కలిసి జిల్లాలో క్రీడా భివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడుతారు. అనంతరం మైదానాల్లో కల్పిం చాల్సిన మౌలిక సదుపాయాలు, తదితర అంశాలపై జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సిబ్బంది, రాజకీయ నాయకులు, క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వ హిస్తారని, మైదానాల అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తారని ఆయన పేర్కొన్నారు.

## వైద్యచికిత్సకు రూ.1.50 లక్షలు చెక్కు పంపిణీ



**శ్రీకాకుళం, నవంబర్ 2 (వార్త):** క్యాన్సర్‌తో బాధ పడుతున్న తన తల్లికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబుకు విజ్ఞప్తి చేసిన 24 గంటల్లోనే బాధిత కుటుంబానికి రూ.1.50 లక్షల చెక్కును కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం అందజేశారు. జలుమూరు మండలం కరకవలస గ్రామానికి చెందిన పేరాడ సాయిరాం తన తల్లి అమ్మన్న కు క్యాన్సర్ సోకిందని, ఎంత ఖర్చు చేసినా మెరుగైన వైద్యం అందించలేక పోతున్నామని ముఖ్యమంత్రి ఎదుట వాపోయాడు. తండ్రి లేరని, అక్క సాయి కృష్ణవేణి సైతం గత 30 ఏళ్లుగా కండరాల బలహీనతతో మంచానికి పరిమిత మైందని, ఆమె ఆలనా పాలనా కూడా అమ్మే చూడాలని, తల్లిని బతికించు కోవాలి.. సహాయం చేయాలంటూ శుక్రవారం జరిగిన ఈదుపురం గ్రామ సభలో చంద్రబాబుకు విన్నవించుకున్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వైద్యానికి అవసరమైన రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అక్కడికక్కడే మం జూరు చేశారు. శనివారం సాయంత్రం సాయిరాంకు జిల్లా కలెక్టర్ తన కార్యా లయంలో చెక్కును అందజేశారు. చెక్కు అందుకున్న అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

* కేంద్ర, రాష్ట్ర మంత్రులు
* అలికాం రోడ్డు పనులు ప్రారంభం



**శ్రీకాకుళం రూరల్, నవంబర్ 2(వార్త):** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండ లం అలికం పంచాయతీ పరిధిలో 12 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా నిలిచి పోవడంతో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతల మయంగా మారి రహదారులు నరకప్రాయంగా మారాయని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా అందుతుందని వివరించారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకోవడం జరిగిందని, పల్లె పండగ ద్వారా ప్రాధాన్యత క్రమంలో ఆ పనులకు శంకుస్థాపనలు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**శ్రీకాకుళం, నవంబర్ 2(వార్త):** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేంద్ర రాష్ట్ర మంత్రులు శనివారం ఆకస్మికంగా వమరవల్లి రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ వసతి, భోజన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కళింగపట్నం, బందరువానిపేట గ్రామాల్లో బస్సు షెల్టర్‌ను ప్రారంభించారు.

## డిసెంబర్ 7న రన్ ఫర్ జవాన్

**సంతబొమ్మాళి, నవంబర్ 2 (వార్త):** దేశం కోసం, ప్రజల ప్రాణ రక్షణ కోసం.. తమ ప్రాణాలకు సైతం తెగించి, దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న వీరులు సైనికులని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జవాన్ కుటుంబాలకు అండగా నిలిచేలా డిసెంబర్ 7న ఆర్మీ ఫ్లాగ్ డే సందర్భంగా శ్రీకాకుళం నగరంలో రన్ ఫర్ జవాన్ - 5కే రన్ పేరిట.. విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామంలో ఎర్రన్న జవాన్ మిత్ర పోస్టర్ ను ఆయనతో పాటు రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్ ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు, సభ్యులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు.



## భావనపాడు జెట్టీ పరిశీలన



**సంతబొమ్మాళి, నవంబర్ 2 (వార్త):** భావనపాడు తీర ప్రాంతాన్ని శనివారం ఎన్‌సిసిఆర్ సైంటిస్ట్ సుధీర్ పరిశీలించారు. మత్స్యకారులతో మాట్లాడి ఇసుక మేటలను సాంకేతికంగా పరిష్కారం చేయడానికి నివేదిక ఇస్తామని తెలిపారు. ఆయన వెంట మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ పి వి శ్రీనివాసరావు, పలాస ఏడీ సత్యనారాయణ, టెక్కలి మత్స్య శాఖ అభివృద్ధి అధికారి, ధర్మరాజ్ పాత్రో, ఫిషరీస్ అసిస్టెంట్ యల్ దామోదర్, సాగరమిత్ర శ్రీకాంత్, మత్స్యకారులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

- వైసీపీ శ్రేణులపై టీడీపీ దాడులు పెరిగాయి
- ఇకపై దాడులు చేస్తే తిరగబడతాం
- వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కృష్ణ దాస్
- అత్యాచార బాధితులకు పది లక్షల చెక్ పంపిణీ



**పలాస, నవంబర్ 2 (వార్త):** రాష్ట్రంలో బాధిత కుటుంబాలకు వైసీపీ అండగా నిలుస్తుందని మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పలాసలో ఇటీవల ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటనపై మాజీ సీఎం జగన్ స్పందించి ఆ కుటుంబానికి పది లక్షల రూపాయలు చెక్ పంపి ఆదుకోవాలని కోరారు. దీంతో కృష్ణదాస్‌తో పాటు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, టెక్కలి వైసిపి ఇన్ చార్జ్ పేరాడ తిలక్ తో కలసి ఆ కుటుంబానికి శనివారం చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో ఇటువంటి ఘటనలు ఎప్పుడు జరగలేదన్నారు. అత్యాచార ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారన్నారు. చంద్రబాబు పాలన మోసపూరితమన్నారు. అబద్ధాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు కూడా సూపర్ సిక్స్ అంటే



ఎంతో ఆశపడి గెలిపించారని, నేడు ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తూ, వాహనాలపై ట్యాక్స్ విధిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంపు ఉండదని చెబుతూనే విద్యుత్ చార్జీలు భారం మోపుతున్నారన్నారు. చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నిలలోనే బుద్ధిచెబుతారని వెల్లడించారు. రాష్ట్రంలో రౌడీరాజ్యం నెలకొందన్నారు. వైసీపీ శ్రేణులపై టీడీపీ శ్రేణులు దాడులకు దిగుతున్నారని, తాము కూడా సహనం ఉన్నంత వరకే ఓర్చుకుంటమని తరువాత తిరుగుబాటు తప్పదన్నారు. ఈ ఘటనపై సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రం ఇస్తామన్నారు.

### బాధితులకు ఆదుకునే అవసరం లేదా: మాజీ మంత్రి సీదిరి

అత్యాచార బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా అదుకోవాల్సిన అవసరం లేదా అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. అత్యాచార ఘటనపై ప్రభుత్వం స్పందించే తీరు ఇదేనా అని ప్రశ్నించారు స్థానిక ఎమ్మెల్యే నిందితులను తప్పించే ప్రయత్నంతో పాటు రాజీ ప్రయత్నం చేశారన్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో నిందితులపై కేసు నమోదు చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన అత్యాచారాలు, హత్యలు, రాజకీయ కక్షసాధింపు చర్యలు దాడులు కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ బోర బుజ్జి, వైసిపి నాయకులు వెంకటరావుదొర, పాలిన శ్రీనివాసరావు, ఉంగ సాయి, ఫైల చిట్టి, పిని సతీష్, బల్ల శ్రీను, బెల్లాల శ్రీను, దిత్తిన హేమేశ్వరరావు, పాల్గొన్నారు.

## వైద్యులపై దాడులు అరికట్టండి

- కేరళ,కర్ణాటక రాష్ట్రాల తరహాలో చట్టాలు చేయాలి
- సీఎం చంద్రబాబును కోరిన ఐఎంఏ ప్రతినిధులు

**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 2 (వార్త):** వైద్యులు, సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టేలా కఠినమైన చట్టాలు తీసుకురావాలని, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కూడా చట్టాలు చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం శ్రీకాకుళం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్టేట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జయచంద్ర నాయుడు, శ్రీకాకుళం



ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సనపల నరసింహ మూర్తి, సెక్రటరీ డాక్టర్ గొండు గంగాధర్, డాక్టర్ శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి ఉద్దానం ప్రాజెక్టు నీరు

- ఉద్దానం ప్రోజెక్టును మున్సిపాలిటీకి అప్పగించేందుకు ఒప్పందం
- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, నవంబర్2 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అందుకోసం ప్రతీ రోజు ఉద్దానం మంచినీటి పథకం ద్వారా 3.5 ఎంఎల్డీ (35 లక్షల లీటర్లు) తాగునీరు అందించేందుకు ఒప్పందం కుదిరిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పలాసలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆర్‌డబ్ల్యూఎస్, ఉద్దానం మంచినీటి ప్రోజెక్టు అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. మున్సిపాలిటీకి తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో విజయవాడ ఆర్ డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ టి.గాయత్రీదేవితో చర్చలు జరిపామన్నారు. చర్చలలో బాగంగా సోంపేట మండలం టి.శాసనం వద్ద ఉన్న ఉద్దానం మంచినీటి ప్రోజెక్టు పంప్ హౌస్ నుంచి పలాస కాశీబుగ్గ మున్సిపాలిటికీ ప్రతీ రోజు 35 లక్షల లీటర్లు తాగునీరు సరఫరా చేసేందుకు అధికారులతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సమావేశంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు ఆర్డబ్ల్యూఎస్ ఇఇ రంగ ప్రసాద్, డిఇలు సూర్యనారాయణ, రజాక్, ఆశాలత, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పలాస అభివృద్ధికి సీఎం హామీ

పలాస నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి పరిష్కారమార్గాన్ని సూచించారని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జల జీవన్ మిషన్ నుంచి సరఫరా ఆరు నెలల్లో పరిష్కారం చూపుతామని తెలిపారన్నారు. కాశీబుగ్గ ఆర్ఓబీ పనుల అంశమై సీఎం స్పష్టమైన హామీ ఇచ్చారని, కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు చేపట్టనున్నట్లు చెప్పారన్నారు. కిడ్నీ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణాన్ని జిల్లాలో ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని, ఆ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరందించాల్సిన ఆవశ్యకత ఉందని అధికారులకు సీఎం మార్గనిర్దేశం చేశారన్నారు. వైసీపీ పాలనలో విధ్వంసానికి గురైన నల్లబొడ్లూరు కొండపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు.



## కూటమి ప్రభుత్వంలోనే రోడ్ల నిర్మాణం

**పలాస, నవంబర్ 2 (వార్త):** వైసీపీ ప్రభుత్వంలో గుంతలు పడిన రహదారులకు నేడు కూటమి ప్రభుత్వం పూడుస్తూ కొత్తగా రహదారి నిర్మాణం చేపడుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రెంటికోట గ్రామం వద్ద ఆర్అండ్‌బి నిధులు పది లక్షల రూపాయలతో తారురోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె పండగ కార్యక్రమంలో ప్రతీ గ్రామానికి సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో గుంతల మయంగా ఉన్న రహదారులలో ప్రజలు ప్రయాణం చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ గుంతలు పూడ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, కుత్తుం లక్ష్మణ్ కుమార్, వంకల కూర్మారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రన్నాయుడుకు నివాళి




**పలాస, నవంబర్2 (వార్త):** పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం దివంగత నేత మాజీ ఎంపీ కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతిని నిర్వహించారు. ముందుగా టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, దువ్వాడ హేంబాబు చౌదరి, టంకాల రవిశంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు, డొక్కరి శంకర్, కుత్తుం లక్ష్మణ్ కుమార్, కొరికాన శంకర్, దడియాల నర్సింహులు, అంబటి కృష్ణమూర్తి, కొండే నర్సింహులు, వడ్డీ యాదగిరి, వంకల కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

### పలాసలో ఎర్రన్న విగ్రహం ఏర్పాటు...

దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాన్ని పలాసలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. ఉద్దాన ప్రాంతానికి ఎర్రన్నాయుడు ఎంతో మేలు చేశారని, తాగునీటిని అందించారని కొనియాడారు. అయితే ఆ మహనీయుని విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసే అవకాశాన్ని ఇవ్వాలని టీడీపీ నాయకుడు మల్లా శ్రీనివారావు ముందుకొచ్చారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు
# రూ.5 లక్షల చెక్కు అందజేత

**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 2 (వార్త):** ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వరద బాధితుల సహాయార్థం ఐదు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు చెక్కు అందుకొని సూర శ్రీనును అభినందించారు. అనంతరం సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రంలో సుభిక్షంగా ఉందన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నైపుణ్య గణనపై రేపు శిక్షణ

**పోలాకి, నవంబర్ 2(వార్త):** అర్హులైన అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేందుకు నైపుణ్య గణన చేపడుతున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 18 నుంచి 52 ఏళ్లు గల నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి, నైపుణ్య అంశాలు సేకరించడంపై ఈ నెల 4న సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ శిక్షణకు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి హాజర వుతారన్నారు. సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించి హాజరవ్వాలని ఆదేశించారు. శిక్షణ అనంతరం వీరు గ్రామీణ, పట్టణ యువత నైపుణ్యాలపై సర్వే చేపడతారన్నారు. అనంతరం ఆ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# సైనికుడికి ఘన స్వాగతం



పురుషోత్తంను ఊరేగింపుగా తీసుకువస్తున్న వాహన శ్రేణి

**మందస, నవంబర్ 2(వార్త):** దేశ రక్షణలో 26 ఏళ్ల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన బాలిగాం వాసి సుబేదార్ భావన పురుషోత్తంనకు ఘన స్వాగతం లభించింది. సైనికునిగా ఆయన సైన్యంలో చేరి.. కృషి, పట్టుదల, అంకితభావంతో అంచెలంచెలుగా ఎదిగి ఏసీబీ నాయక్ సుబేదార్ ర్యాంక్ సాధించారు. దేశానికి సంబంధించి యుద్ధ విన్యాసాల్లో పాల్గొని, మంచి ప్రతిభ చూపారు. ఎన్నో ప్రోత్సాహకాలు కూడా అందుకుని గత నెలలో పదవీ విరమణ చేశారు. అనంతరం స్వగ్రామానికి శనివారం చేరుకున్న ఆయనను మందస రైల్వేస్టేషన్ నుంచి బాలిగాం వరకు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంతో పాటు వాహనశ్రేణితో ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేసి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు భావన పద్మనాభం, భావన దుర్యోధన, ఢిల్లీరావు, బొంగి ఆదినారాయణ. గున్న నారాయణ, మార్పు గోపి, బొంగి ప్రవీణ్,



పురుషోత్తంను సన్మానిస్తున్న గ్రామస్థులు

పురుషోత్తం కుటుంబసభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిగాంలో భక్తిశ్రద్ధలతో గోవర్ధన పూజ

**మందస, నవంబర్ 2(వార్త):** బాలిగాం గ్రామం శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, ఆధ్యాత్మికవేత్త వల్లభ హరికృష్ణ ఆధ్వర్యంలో గోవర్ధన పూజలు ఘనంగా జరిగాయి. గోమాతలను భక్తి, శ్రద్ధలతో పూజించారు. కార్తీకమాస బలి పాద్యమిని పురస్కరించుకుని ఈ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు గోకులాన్ని కాపాడడానికి గోవర్ధన గిరిని తన చిటికిన వేలిపై నిలిపిన రోజు ఇదేనన్నారు. అప్పటి నుంచి ఈ రోజున ఈ పూజలు చేయడం సంప్రదాయంగా వస్తోందన్నారు. అనంతరం గోవులను అలంకరించి, ప్రత్యేకంగా పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆరంగి భాస్కరరావు, గున్న మాలయ్య, గున్న బాబురావు,



అగ్గున్న జయరాజు, మాజీ సర్పంచ్ గున్న భాగ్యవతి, భావన సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధం మధురమైనది



**పోలాకి, నవంబర్ 2(వార్త):** అరమరికలు లేని అభ్యాసంలో అందరినీ ఆప్తులుగా భావించిన ఆనాటి స్నేహం మధురమైన ఘట్టం అని విశ్రాంత సబ్ ఇన్‌స్పెక్టర్ నేతింటి రామారావు అన్నారు. కోటబొమ్మాళి ఉన్నత పాఠశాలలో 1969లో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల కలయిక నిర్వహణపై సన్నాహక సమావేశం శనివారం ప్రియాగ్రహారంలోని వేదుల వెంకటశర్మ స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ మిత్రులను కలవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు ఉప్పాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఉన్నత భవిష్యత్ అందించిన తమ గురువులకు పాదాభివందనాలన్నారు. ఆనాటి విద్యాభ్యాసం ఎంతో కఠినమైనదని, అయితే ఆనాటి శ్రమ..నేడు విశ్రాంతి సమయంలో తృప్తినిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. తమ బ్యాచ్ విద్యార్థుల కలయికను త్వరలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కూచిపూడి డ్యాన్స్ మాస్టర్ శ్రీకాంత్, గ్రామస్తుడు దుబ్బ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శభాష్..యువరాజ్..!

**-విశాఖ వెళ్లి పింఛన్ అందజేసిన సచివాలయ ఉద్యోగి**

**మందస, నవంబర్ 2(వార్త):** కొందరు ఉద్యోగమే భారమనుకుంటున్న ఈ కాలంలో విధులను ఎంతో బాధ్యతగా నిర్వహించడం నిజంగా అభినందనీయమే. మందస మండలంలోని సిరిపురంలో సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకునిగా అల్విన్ యువరాజ్ పని చేస్తున్నారు. ఆయన పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన పింఛన్ లబ్ధిదారుడు భాస్కర్‌రౌలో ఛాతీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ, 20 రోజుల నుంచి విశాఖపట్నం ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో యువరాజ్ అక్కడకు వెళ్లి ఆయనకు పింఛన్ అందించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, తోటి ఉద్యోగులు యువరాజును అభినందించారు. ఆయన ఉద్యోగులకు ఆదర్శమయ్యారని కొనియాడారు.

## బాలుడి అదృశ్యం.. కేసు నమోదు



**జలుమూరు, నవంబర్ 2(వార్త):** జలుమూరు మండలం బసివాడ గ్రామానికి చెందిన బాలుడు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని ఎస్ఐ అశోక్‌బాబు తెలి పారు. తన కుమారుడు సుశాంత్ శుక్రవారం నుంచి కనబడడం లేదని పంగ తాతయ్య ఫిర్యాదు చేశారన్నారు. బాలుడికి 10 ఏళ్లు ఉంటాయని పేర్కొన్నారు. ఎవరికైనా కనపడిదే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపడాలి



**జలుమూరు, నవంబర్ 2(వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత పెరగాలని ఎంఈవో బమ్మిడి మాధవరావు తెలిపారు. జలుమూరు మండలం చల్లవానిపేట ఎంపీయూపీ పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సరైన శ్రద్ధ వహించి మెరుగైన బోధన అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ రోగికి పింఛను మంజూరు

**ఇచ్ఛాపురం, నవంబర్ 2(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి 14వ వార్డు ఉప్పాడ వీధికి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తుడు దుర్గాసి వెంకట పురుషోత్తం రెడ్డికి ఎన్టీఆర్ భరోసా పింఛను మంజూరైంది. ఈ పింఛనును శనివారం మున్సిపల్ కమిషనర్ నల్లి రమేష్, 22 వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్, ఆ వార్డు ఇన్‌చార్జి, టీడీపీ పట్టణ కార్యదర్శి నందికా జానీ ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో బత్తిన కృష్ణయ్య, సచివాలయం అడ్మిన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# మెళియాపుట్టిలో రేపు పీవో గ్రీవెన్స్



**మెళియాపుట్టి, నవంబర్ 2 (వార్త):** మెళియాపుట్టిలో ఈ నెల 4న ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి గ్రీవెన్స్ నిర్వహించనున్నట్టు ఎంపీడీవో నరసింహప్రసాద్ పండా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ సీతంపేటలో ప్రతి సోమవారం ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం ఉదయం 10 గంటలకు ఇక్కడి మండల మహిళా సమాఖ్య (వెలుగు) కార్యాలయంలో నిర్వహించనున్నట్టు ఐటీడీఏ అధికారులు తెలిపారన్నారు. ఈ గ్రీవెన్స్‌లో టెక్కలి డివిజన్ పరిధిలో గల అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొంటారన్నారు. జిల్లాలోని గిరిజనులు, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## భూగర్భ జలాల పెంపునకు ప్రాధాన్యం

**జలుమూరు, నవంబర్ 2(వార్త):** నానాటికి అడుగంటిపోతున్న భూగర్భ జలాల మట్టాన్ని గరిష్ఠ స్థాయికి పెంపొందించే పనులను గుర్తించి, వాటిని చేపట్టాలని డ్వామా పీడీ బి.సుధాకర్‌రావు సిబ్బందికి ఆదేశించారు. శనివారం ఆయన నరసన్నపేట మండలం తామరాపల్లిలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం నీటిని, వాడుక నీటిని భూగర్భంలోకి ఇంకింపజేయడంతో భూగర్భజలాలు పెరిగే అవకాశం మెండుగా ఉందన్నారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

## బాలికపై అత్యాచార యత్నం.. నిందితుడి అరెస్టు

**మెళియాపుట్టి, నవంబర్ 2 (వార్త):** బాలికపై అత్యాచారయత్నం చేసిన సంఘటన మెళియాపుట్టి మండలంలో వెలుగు చూసింది. తంగిని గ్రామానికి చెందిన ఓ బాలిక సైకిల్‌పై అక్టోబరు 30న పాఠశాలకు వెళ్లి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన యువకుడు మార్గం మధ్యలో అత్యాచారానికి యత్నించాడు. దీనిపె బాధితురాలు తల్లి.. శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రమేష్‌బాబు కేసు నమోదు చేశారు. పాతపట్నం సీఐ దర్యాప్తు జరిపి, నిందితుడిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## నైపుణ్య గణన సమర్థంగా నిర్వహించండి



**ఇచ్ఛాపురం, నవంబర్ 2(వార్త):** నైపుణ్య గణన సమర్థంగా నిర్వహించాలని ఇచ్ఛాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు వార్డు సెక్రటరీలకు ఈ గణనపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గుజ్జు మహేష్, వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వరుడికి లక్ష బిల్వార్చన



**జలుమూరు, నవంబర్ 2(వార్త):** ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలోని మధుకేశ్వరుడిని శనివారం భక్తి శ్రద్ధలతో పూజించారు. లక్ష బిల్వార్చన గావించారు. కార్తీక మాసం తొలిరోజున శ్రీముఖలింగం గ్రామానికి చెందిన తండాశి ఢిల్లీశ్వరరావు కుటుంబసభ్యులు ఈ పూజలు చేపట్టారు. అనంతరం స్థానిక అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. కార్తీక మాసం మొదటి రోజున స్వామివారికి బిల్వార్చన చేపట్టడం ఎంతో శుభప్రదమని వారు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

**జలుమూరు, నవంబర్ 2(వార్త):** నరసన్నపేట మండలం జమ్ము కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలయ్యాయి. పోలాకి మండలం జిల్లేడువలస గ్రామం నుంచి నరసన్నపేటలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు శనివారం ఉదయం క్యాబ్‌లో వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. దీంతో క్యాబ్‌లో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదుచేశామని పోలీసులు తెలిపారు.



# చంద్రంపేటలో పాఠశాల వద్దే బెల్ట్‌షాప్

**-తొలగించాలని తహసీల్దార్‌కు గ్రామస్థుల ఫిర్యాదు**



**వంగర, నవంబర్ 2(వార్త):** వంగర మండలంలోని చంద్రంపేట గ్రామంలో పాఠశాల పక్కనే ఉన్న కిరాణా బడ్డీ వద్ద మద్యం అక్రమ అమ్మకం జోరుగా సాగుతోందని ఆ గ్రామస్థులు ఆరోపించారు. గ్రామం నుంచి పొలాలకు వెళ్లే రహదారిని ఓ వ్యక్తి ఆక్రమించి, ఈ దుకానం నెలకొల్పి ఇటు విద్యార్థులను, అటు గ్రామస్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అదే గ్రామానికి చెందిన పెద్దింటి సత్యంనాయుడు, బలగ వెంకటరావు, బి.అప్పలనాయుడు, బి.శ్రీను, తదితరులు తహసీల్దార్ డి.ధర్మరాజుకు శనివారం ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన.. చర్యలు తీసుకోవాలని ఎస్ఐ షేక్ శంకర్‌కు ఫోన్‌లో ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పాఠశాల వద్దనే నిబంధనలకు విరుద్ధంగా దుకాణం పెట్టి, బ్రాందీ సీసాలు అమ్మకాలు సాగిస్తున్నారని వాపోయారు. గతంలో ఈ విషయంపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఇదే వ్యక్తి గ్రామానికి అతి సమీపంలోని వేఘావతి నది వద్ద గల ప్రభుత్వ భూమిని ఆక్రమించాడని ఆరోపించారు. దీంతో తమ గ్రామం నుంచి ప్రజలు, పశువులు వెళ్లడానికి రహదారి లేక తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆక్రమణలను తొలగించి, దారి కల్పించాలని తహసీల్దార్‌కు విన్నవించామన్నారు. దీనిపై తహసీల్దార్ డి.ధర్మరాజును ఫోన్‌లో సంప్రదించగా, అందుబాటులోకి రాలేదు. ఎస్ఐ షేక్ శంకర్‌ను సంప్రదించగా చర్యలు తీసుకోవాలని తనకు తహసీల్దార్ సూచించారని తెలిపారు. ఆ గ్రామంలో పాఠశాల వద్ద గల దుకాణం వద్దకు వెళ్లి, పరిశీలించగా ఖాళీ మద్యం సీసాలు లభ్యమయ్యాయన్నారు. విద్యార్థులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు.

# ప్రతిభ చూపండి.. ప్రోత్సాహకాలు అందుకోండి



**మందస, నవంబర్ 2(వార్త):** మందస మండలంలోని పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఎన్ఐఎఫ్ఎస్ సీఈవో సునీల్‌కుమార్ మహంతి(విశాఖపట్నం) తన ఉదారతను చాటుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలకు కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఏటా పదో తంగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు ఎన్.తారకేశ్వర్‌రావు తెలిపారు. శనివారం ఆ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మహంతి.. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి నుంచి తెలుగు, ఒరియా మధ్యమాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు చెరో 10,000/- చొప్పున అందించారు. ద్వితీయస్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5,000లు, 500 మార్కులు పైబడి సాధించిన 22 మంది విద్యార్థులకు చెరో వెయ్యి రూపాయలు చొప్పున అందజేశారు.

వీరిని స్ఫూర్తిగా తీసుకొని, ఈ ఏడాది కూడా పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కన బరచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సునీల్ మహంతి గారిని ప్రధానోపాధ్యాయుడు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్, సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

కార్యక్రమంలో ఒడియా డీఈవో దుర్గాప్రసాద్ చౌదరి, ఎస్ఎంసీ చైరపర్సన్ అగ్గున్న సుజాత, పాఠశాల సిబ్బంది కార్యదర్శి డి.వైకుంఠరావు, ఉపాధ్యాయులు ఎస్. సోమనాథ్, ఎస్.జగన్నాథరావు, సింహో చలపతి, ఎస్.ఢిల్లీ, ఎస్.నారాయణ రావు, తుంబేశ్వర చౌదరి, బి.బాబూ రావు, డి.మోహనరావు, టి.రమణా రావు, డి.వేణుగోపాల్, ఎస్.కామేశ్వర రావు, బి.మురళీమోహన్, ఎ.ఈశ్వం రావు, పి.శశి, ఐ.తనూజ, బీసీహెచ్. మహాపాత్రో, పి.లక్ష్మి పాల్గొన్నారు.

# వేతనదారులకు పని కల్పించాల్సిన బాధ్యత ఉపాధి సిబ్బందిదే

**జలుమూరు, నవంబర్ 2(వార్త):** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారులకు పనులు కల్పించాలని డ్వామా పీడీ సుధాకర్‌రావు సూచించారు. శనివారం ఆయన సారవకోట మండల పరిషత్ ఆవరణలో సోషల్ ఆడిట్ ప్రజా వేదిక నిర్వహించారు. 2023 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు మండలంలో 23 కోట్ల 19 లక్షల పైచిలుకు నిధులతో వివిధ పనులను చేపట్టారు. వీటికి సంబంధించి లేవనెత్తిన అభియోగాలపై విచారణ జరిపారు. మండలంలో ఏడు వందల ఎనభై పనులు జరిగినట్లు నివేదికల ఆధారంగా వెల్లడైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులకు పనులు కల్పించే బాధ్యత స్థానిక సిబ్బందిదే అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో మోహన్‌కుమార్, ఏపీవో నారాయణరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## భూముల రీ సర్వేపై గ్రామసభ

**జలుమూరు, నవంబర్ 2(వార్త):** నరసన్నపేట మండలం చిక్కాలలో గ్రామంలో శనివారం మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ భూముల రీ సర్వేపై అభ్యంతరాలు ఉన్నట్లయితే తమకు నివేదించాలని సూచించారు. వీటిని పరిశీలించి, వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డీటీ కృష్ణారావు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



### మహానీయుడు...ఎర్రన్నాయుడు..!

**మందస, నవంబర్ 2(వార్త):** రాజకీయాల్లో మహానీయుడు స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు అని పలువురు తెలుగుదేశం నాయకులు కొనియాడారు. ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సభ మందసలోని టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శత్రువైనా ప్రేమించే మనస్తత్వం కలిగిన ఎర్రన్న ఆకస్మిక మరణం తీరని లోటన్నారు. రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన నాయకుడు ఎర్రన్నాయుడని, ఆయన వాగ్దాటి ఎవరికీ లేదన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామన్నారు. ఉద్దానం దాహార్తిని తీర్చిన మంచి నీటి పథకం సృష్టి కర్త అన్నారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు భావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, పార్టీ నాయకులు గువ్వాడ లక్ష్మీనారాయణ, దాసరి తాతారావు, డుంకురు తిరుపతి, అగ్గున్న జయరాజు, రాజాన మహేష్, బమ్మిడి కర్రయ్య, తమిరి భాస్కరరావు, ఎం.నవీన్‌కుమార్, గువ్వాడ క్రాంతి కుమార్, నవీన్, కృష్ణ, శంకర్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





### స్ఫూర్తి ప్రదాత ఎర్రన్నాయుడు ..


**పోలాకి, నవంబర్ 2(వార్త):** గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయ సేవలు చేసి ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా ఎర్రన్నాయుడు నిలిచారని నరసన్నపేట నియోజకవర్గం శాసనసభ్యుడు బగ్గు రమణమూర్తి కొనియాడారు. శనివారం ఆయన కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామంలో మాజీ కేంద్ర మంత్రి, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 12వ వర్ధంతి సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన.. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు, కుటుంబసభ్యులు, శాసన సభ్యు టలతో కలిసి ఎర్రన్న ఘాట్ వద్ద నివాళులర్పించారు.

# ఎర్రన్న చిరస్మరణీయుడు

## ఘనంగా 12వ వర్ధంతి

## వాడవాడలా నివాళులర్పించిన కూటమి నాయకులు



**వజ్రపుకొత్తూరు, నవంబర్ 2(వార్త):** ఎర్రన్నాయుడు సిద్ధాంతాలను ప్రతీ టీడీపీ కార్యకర్త కొనసాగించాలని పలువురు తెలుగుదేశం నాయకులు కొనియాడారు. వజ్రపుకొత్తూరు టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు సూరాడ మోహన్ రావు ఆధ్వర్యంలో ఎర్రనాయుడు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎర్రన్న రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన నాయకుడని కొనియాడారు. ఉత్తరాంధ్ర టైగర్‌గా అభివర్ణించారు. పార్టీల రహితంగా పేరు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పుచ్చ ఈశ్వరరావు, కె.రమణ, గోవింద్ పాపారావు, దున్న షణ్ముఖరావు, సాంబమూర్తి, శశి, కోడ జైజై రావు, మరడ దుర్యోధనరెడ్డి పాల్గొన్నారు.


**ఇచ్ఛాపురం, నవంబర్ 2(వార్త):** మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దాసరి రాజు, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డి, శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి కర్రి మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.



### ఎర్రన్నాయుడు సేవలు..

## సిక్కోలు ప్రజలు మరువలేనివి

**జలుమూరు, నవంబర్ 2(వార్త):** గల్లీ నుంచి ఢిల్లీ దాకా జిల్లా ఖ్యాతిని చాటిన ఘనత స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడుకు మాత్రమే దక్కు తుందని నరసన్నపేట తెలుగు యువ తసభ్యులు అన్నారు. శనివారం వారు నరసన్నపేట మార్కెట్లో ఉన్న ఎర్రన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీశ్ మాట్లాడుతూ ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు టీడీపీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413